# ప్రమాదకరంగా తాత్కాలిక రోడ్డు

- కందిబండ సమీపంలో గతేడాది వర్షాలకు కూలిన బ్రిడ్జి
- తాత్కాలిక రోడ్డు నిర్మించిన అధికారులు
- తక్కువ వెడల్పుతో మూలమలుపు, సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు



కూలిన బ్రిడ్జి వద్ద పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ (ఫైల్)

**మేళ్లచెరువు :** మండలంలోని కందిబండ గ్రామ సమీపంలో రోడ్డు మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. గత ఏడాది సెప్టెంబర్ 2వ తేదీన కురిసిన భారీ వర్షాలకు మేళ్లచెరువు– కోదాడ ప్రధాన రహదారిపై కందిబండ వద్ద ఉన్న బ్రిడ్జి కూలిపోయింది. దీంతో కూలిన బ్రిడ్జి పక్క నుంచి గూనలు వేసి తాత్కాలికంగా రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డుపై భారీ వాహనాలు, సిమెంట్ ట్యాంకర్లు, లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే కొత్తగా నిర్మించిన రోడ్డు మలుపు వద్ద ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా రోడ్డు మలుపులో తక్కువ వెడల్పు ఉండడంతో అధిక వేగంతో వచ్చే వాహనాలు స్పీడ్ కంట్రోల్ కాక పొలాల్లోకి దూసుకుపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల రాత్రి సమయంలో లారీ పొలాల్లోకి దూసుకెళ్లి ప్రమాదం జరిగింది. ధాన్యం లోడుతో వెళ్తున్న మరో లారీ మలుపు తిరిగే సమయంలో బోల్తా కొట్టింది. ఇటీవల రాత్రి సమయంలో కందిబండలో బంధువుల ఇంటికి వచ్చిన వారు మేళ్లచెరువు వెళ్లి తిరి గి వెళ్తున్న క్రమంలో మారుతీ వ్యాగనార్ కారు రోడ్డు మలుపులో ఉన్న గుంతలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా మూడు రోజుల క్రితం మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి రాత్రి సమయంలో తన కుమారుడితో కలిసి వస్తుండగా రోడ్డులో మలుపు అర్థం కాక బ్రిడ్జి నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి గాయాలపాలయ్యారు. అలాగే బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం గుంతలు తీసి ఉండడంతో డిసెంబర్‌లో ద్విచక్రవాహనదారుడు అందులో పడి తలకు తీవ్రగాయాలై మృతి చెందాడు. కావున బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని, తాత్కాలిక రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బీజేపీతోనే సామాజిక న్యాయం

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, నాయకులు

**గరిడేపల్లి :** దేశం అభివృద్ధి, సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ కేంద్ర క్యాబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం గరిడేపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో శాస్త్రీయత లేదని, బీసీ జనాభాను తగ్గించి చూపించారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు జనగణన చేయని కాంగ్రెస్ ఇప్పుడు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గు చేటన్నారు. మోదీ మాటను దేశమంతా నమ్ముతుందని అన్నారు. కేంద్రం చేసే కులగణనతో రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా బీసీలకు వరంగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు జెనిగల శ్రీనివాస్, గురవయ్య, నాగసైదులు, తాళ్ల నరేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎడవెల్లి సాగర్‌రెడ్డి, సుందరి రమేష్, కాంపాటి రాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని మట్టపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీగోదా పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడిగా దేవరం అమృతారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవరం మల్లీశ్వరి, ఉపాధ్యక్షులుగా తమ్మన సుజాత, జక్కుల మల్లయ్య, తేలుకుంట్ల శ్రీనివాస్, కోశాధికారిగా చిల్లంచర్ల ఆనంద్, సహాయ కార్యదర్శులుగా గుండా శ్రీనివాస్, బెల్లంకొండ శ్రీనివాస్, చిట్టిప్రోలు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పచ్చిపాల మల్లికార్జునరావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారులు సతీష్‌కుమార్, రఘు, భక్తులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



కల్మలచెరువులో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నట్టి జానకయ్య

**గరిడేపల్లి :** మండలంలోని కల్మలచెరువు నుంచి చవ్వారిగూడెం వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టి జానకయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోకరంగా ఉంటుందని, రోడ్డు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్‌కు ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూ లగుండ్ల సీతారాంరెడ్డి, విజయ, మీసాల యోహాన్, మట్టయ్య, ఆరే కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణ, ముత్తయ్య, నట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సత్సంబంధాలు బలపడతాయి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

**హుజూర్‌నగర్ :** క్రీడలతో సత్సంబంధాలు బలపడతాయని మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, న్యాయవాది శ్రీనివాసుల రవికుమార్ అన్నారు. హుజూర్‌నగర్ లోని శ్రీనగర్ కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బాలకృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సన్మానించి.. ప్రోత్సాహకాలు అందజేసి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

**నేరేడుచర్ల :** పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను శుక్రవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. దిర్శించర్ల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి దామరచర్ల ప్రణవి 564/600 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం, చిల్లేపల్లి గురుకుల పాఠశాలకు చెందిన కామళ్ల చంద్రుప్రియ, కీర్తనలు 563/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా వారిని సన్మానించి ఒక్కొక్కరికి రూ.14 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, కొణతం సీతారాంరెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, యూసుఫ్, అంజయ్య, పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, విశ్వనాథం, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, నాగార్జున తదితరులు ఉన్నారు.

## క్రీడల శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చిలుకూరులో కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి

**చిలుకూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా క్రీడల యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి కబడ్డీ క్రీడల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పీఈటీలు శోభన్‌బాబు, మెన్నెం సీతరాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు



మట్టపల్లిలో ఆదిశంకరాచార్య జయంతి వేడుకలో పాల్గొన్న వేద పాఠశాల విద్యార్థులు

**మఠంపల్లి :** మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల వేద స్మార్త పాఠశాలలో శుక్రవారం జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులు వేదపారాయణం చేశారు. ప్రత్యేక అర్చనలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫణిశర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామానుజాచార్యుల మూలవిరాట్‌కు అభిషేకం



పూజలో సత్యనారాయణ దంపతులు, భక్తులు

**మునగాల :** శ్రీరామానుజాచార్యుల జయంతి సందర్భంగా శుక్రవారం మునగాల మండలంలోని నర్సింహాపురంలో గల శ్రీకోదండరామస్వామి దేవాలయంలో గల రామానుజాచార్యుల మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబా శేషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



కరపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**నేరేడుచర్ల :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని పలు ప్రధాన వీధుల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫలితాలను ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టా శ్రీని వాస్‌రెడ్డి, రావిరాల శౌరీ, నగేష్ తదితరులు ఉన్నారు.

## ఉగ్రదాడిని ఖండించాలి



ఉగ్రదాడి మృతులకు సంతాపం వ్యక్తం చేస్తున్న మార్కెట్ పాలకవర్గ సభ్యులు

**కోదాడ :** పహల్గాం ఉగ్రదాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ కోరారు. శుక్రవారం కోదాడ మార్కెట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి మృతులకు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను తీయమని ఏ మతం చెప్పదని, దాడులు చేయడం మానవత్వానికి మచ్చగా మిగులుతుందని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎస్‌కె. బషీర్, కార్యదర్శి రాహుల్, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



జెండా ఆవిష్కరిస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

**చిలుకూరు :** ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సాతులూరి అలివేలు అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా వెంకట్, రుద్రయ్య, బాలేబోయిన గురవయ్య, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చారెడ్డి సేవలు మరువలేనివి



కిచ్చారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మఠంపల్లి :** మండలంలోని పెదవీడుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గాయం కిచ్చారెడ్డి పార్టీకి, గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం కిచ్చారెడ్డి 15వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఖరీమ్, నాయకులు ఎంఎంయాదవ్, సోములుగౌడ్, ఆదిరెడ్డి, గురువయ్య, వెంకటేశ్వరరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సైదులు, శ్రీను, మదార్‌సాబ్, సలాం, నాగరాజు, కాశయ్య, రంగయ్య, మట్టయ్య, తదితరులు ఉన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



మొదటి బహుమతి అందుకుంటున్న కానుకమాత యూత్ టీమ్ సభ్యులు

**మఠంపల్లి :** మండల కేంద్రంలో శుభవార్త చర్చి వార్షికోత్సవాల్లో భాగంగా ఏసుమళ్ల మేరమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. పోటీల్లో మొదటి బహుమతిని స్థానిక కానుకమాత యూత్ టీమ్, రెండవ బహుమతిని రఘునాథపాలెం ఫ్రెండ్స్ యూత్, మూడవ బహుమతిని ఫ్రెండ్స్ యూత్ మఠంపల్లి, నాలుగవ బహుమతిని విష్ణు మెమోరియల్ మఠంపల్లి టీమ్ గెలుపొందాయి. విజేతలకు నగదు బహుమతులు, షీల్డులు అందజేసినట్లు నిర్వాహకులు ఏసుమళ్ల రాములు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, నాగయ్య, రాములు, లింగయ్యయాదవ్, గోపయ్య యాదవ్, జగ్గయ్య, వీరాస్వామిగౌడ్, మధుబాబు, నిర్వాహకులు ముక్కంటి, బాలరాజు, రవి, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడి మృతికి నివాళి

**హుజూర్‌నగర్‌రూరల్ :** కబడ్డీ క్రీడాకారుడు తాళ్ల శంకర్ మృతి బాధాకరమని హైదరాబాద్‌లో పనిచేస్తున్న నార్కోటిక్ సీఐ షేక్ లాల్‌మధార్ అన్నారు. మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన తాళ్ల శంకర్ (23) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం శంకర్ మృతదేహానికి క్రీడాకారులతో కలిసి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో షేక్ అలీపాషా, యరగాని గోవింద్, నాగయ్య, వీరబాబు, మిన్ను, సైదులు, క్రీడాకారులు ఉన్నారు.

## పేద విద్యార్థి చదువుకు చేయూత



మహేష్‌బాబుకు ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

**నేరేడుచర్ల :** మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన విద్యార్థి చదువుకు దాతలు చేయూతనందించారు. గ్రామానికి చెందిన యడవల్లి మహేష్‌బాబు తల్లిదండ్రులు ప్రమీల, యడవల్లి సైదులు ఇటీవల మృతి చెందారు. దీంతో మహేష్‌బాబు అనాథగా మారాడు. మిర్యాలగూడలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 447/470 మార్కులు సాధించి ఉత్తీర్ణుడయ్యాడు. దీంతో గ్రామానికి చెందిన యువకులు జిడిమెట్ల రవి, భార్గవ సైదులు వాట్సాప్ ద్వారా మహేష్‌బాబు స్థితిగతులను గ్రామస్తులకు తెలియజేసి అతని చదువుకు దాతల ద్వారా రూ.34 వేలను సేకరించి గ్రామపెద్దల సమక్షంలో శుక్రవారం అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో నందమూరి బాబురావు, వల్లంశెట్ల మట్టపల్లిరావు, ఇంజమూరి వెంకటయ్య, పెద్దపంగ సైదులు, పెండెం హరిబాబు, అల్వాల శ్రీధర్, సిద్దపంగ సైదులు, కోడి పవన్, వెంకటనర్సు, ఏసు, రాహుల్, పోలంచెట్ల భుజంగరావు, నందమూరి నర్సింహరావు తదితరులు ఉన్నారు.

## ఐవీఓ కంట్రోల్ రూం ప్రారంభం



కంట్రోల్ రూంను ప్రారంభిస్తున్న మధుసూదన్‌రావు, సామినేని ప్రమీల

**కోదాడరూరల్ :** పట్టణంలోని రాంరెడ్డిపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా వద్ద కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం సంతోషకరమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవీఓ) జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్‌రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం కంట్రోల్ రూంను వారు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలోని పలు చౌరస్తాల్లో జాతీయ గీతాన్ని ఆలపించేందుకు ఈ కంట్రోల్ రూం ఉపయోగపడుతుందని తెలిపారు. కంట్రోల్‌రూం ద్వారా పట్టణంలో జాతీయ గీతాలాపాన రావడంతో ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు దోహదడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఓ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు రమేష్‌బాబు, యూత్ వింగ్ అధ్యక్షుడు సత్తిబాబు, వెటరన్ జనరల్ సెక్రటరీ ఉపేందర్, కె.వెంకన్న, జె.వెంకన్న, గుండపునేని నాగేశ్వరరావు, జగిని ప్రసాద్, నవీన్, రహీం ఉన్నారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



మునగాల : అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీడీఓ, తహసీల్దార్, తదితరులు



మోతె : పిల్లల తల్లులకు గుడ్లు అందజేస్తున్న సూపర్‌వైజర్ జ్యోతి



గరిడేపల్లి : చిన్నారి బరువు పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ రేవతి

**మునగాల :** గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీన దయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బెజవాడ సరిత అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శ్యానిటేషన్, న్యూట్రిషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. 0–5ఏళ్ల లోపు పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించాలని సూచించారు. పిల్లలు వయస్సుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి, ఆయా షేక్ రేష్మ, ఆశా వర్కర్ జి.వనజ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మోతె :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మోతె మండలంలో సిరికొండ సెక్టార్ రాఘవాపురం గ్రామంలో అంగన్‌వాడీ 1,2 కేంద్రాల్లో నిర్వహించిన విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రీషన్ డేలో ఆమె పాల్గొని మాట్లాడారు. రక్తహీనత కలిగిన బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు ఐరన్ టాబ్లెట్స్ వాడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కోడి గుడ్లు, న్యూట్రీషన్ ఫుడ్, పాలు సక్రమంగా అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాధిక, అంగన్‌వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**గరిడేపల్లి :** అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేవతి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం, గానుగబండ గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు బరువు, ఎత్తు పరిశీలించారు. ఆరు నెలల నుంచి మూడు ఏళ్ల పిల్లలకు టేక్‌హోమ్ రేషన్ ద్వారా బాలామృతం, 16 గుడ్లు అందజేసినట్లు సూపర్‌వైజర్ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా, వినోద తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ పూర్తయిన వారిని రెగ్యులరైజ్ చేయాలి



కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

**సూర్యాపేట అర్బన్ :** ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను రెగ్యులరైజ్ చేసి గ్రాట్యూటీ అమలు చేయాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు మే ఒకటి నుంచి 30వరకు వేసవి సెలవులు ప్రకటించిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సెక్టార్ ఏరియాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ అధికారులకు యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని, ఆ పోరాటాలు, ఆందోళన ఫలితంగానే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని నెలరోజులు సెలవులు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో గర్భిణులకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు ఆహారాన్ని ఇంటికి ఇవ్వాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని, వాటిని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సెక్టార్ అధ్యక్షురాలు గుద్దేటి శారద, కార్యదర్శి దార జ్యోతి, ప్రాజెక్టు నాయకులు కలకోట జ్యోతి, కారింగుల సావిత్రి, వీరమ్మ, సునీత, భాగ్యలక్ష్మి, రిజ్వానా, తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**నడిగూడెం :** మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 2025– 26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

### 6న లక్కీ డ్రా

**హుజూర్‌నగర్ :** పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 25–26 విద్యా సంవత్సరానికి గాను నాన్ మైనార్టీ విద్యార్థుల కోసం అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ రెహానబేగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సీట్లు కేటాయించేందుకు మే 6వ తేదీన ఉదయం 9 గంటలకు రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ జి.శ్రీకాంత్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జగదీశ్వర్‌రెడ్డిల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో ఈ లక్కీ డ్రాలో పాల్గొనాలని ఆమె కోరారు. లక్కీడీప్ లో ఎంపికైన వారికి సీటు ఖరారవుతుందని తెలిపారు.

### నాయిబ్రాహ్మణ సత్రం కమిటీ అధ్యక్షుడిగా సాంబయ్య



**మఠంపల్లి :** మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల నాయిబ్రాహ్మణ అన్నదాన సత్రం కమిటీ నూతన అధ్యక్షుడిగా మేళ్లచెరువు గ్రామానికి చెందిన గరిడేపల్లి సాంబయ్యను ఎన్నుకున్నారు. శుక్రవారం సత్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మఠంపల్లికి చెందిన మునగపాటి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షుడిగా పిల్లుట్ల మల్లారావు, మరో 8 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీల్లో జరిగే శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణానికి తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే నాయీ బ్రాహ్మణులకు సత్రంలో భోజన వసతి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్రం కమిటీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

### నేటి నుంచి బాల విజ్ఞాన మేళా

**కోదాడ:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు కోదాడ మండల విద్యా శాఖ, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా బాల విజ్ఞాన మేళా (సమ్మర్ క్యాంపు) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జాఫర్, రమేష్, బడుగుల సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ మేళాలో సైన్స్, గణితం, భాష, వ్యక్తిత్వ వికాసం, డ్రాయింగ్ వంటి అంశాలపై నిపుణుల చేత విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 6 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సీపీఐ పట్టణ, మండల కార్యదర్శుల ఎన్నిక



కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి



సింహాద్రి, మండల కార్యదర్శి

**నేరేడుచర్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నేరేడుచర్ల పట్టణ కార్యదర్శిగా కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శిగా ఎల్లబోయిన సింహాద్రి ఎన్నికయ్యారు. నేరేడుచర్ల మండలం గంటవారిగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు.

### మండల టాపర్‌కు సన్మానం



నజ్మీనాను సన్మానిస్తున్న ముస్లింపెద్దలు

**నడిగూడెం :** పదవ తరగతి ఫలితాల్లో 543 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్.నజ్మీనాను శుక్రవారం స్థానికంగా ముస్లిం పెద్దలు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఎండి.ఖలీల్ అహ్మద్, మక్కా మసీద్ సదర్ ఎస్‌కె.రియాజ్, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, ఇంతియాజ్, ముజీఫర్ రెహ్మాన్, రియాజ్, రఫీక్, పాషా పాల్గొన్నారు.

### లచ్చయ్య మృతి తీరని లోటు

**గరిడేపల్లి :** సీపీఎం సీనియర్ నాయకుడు ఎర్రగోల లచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. శుక్రవారం అప్పన్నపేటలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళ్లులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాగుల్‌మీరా, నాగయ్య, వెంకటప్పయ్య, మల్సూర్, రామారావు పాల్గొన్నారు.